విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 14 మార్చి 2025 8 పేజీలు

కవయిత్రి మొల్లకు ఘన నివాళి

విశాలాంధ్ర - చిత్తూరు : వాల్మీకి రచించిన రామాయణాన్ని సంస్కృతం నుండి సరళంగా అందరికీ అర్థమయ్యే రీతిలో తెలుగు భాష లోకి అనువదించిన తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్ల అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా జిల్లా సచివాలయం లోని పాత గ్రీవెన్స్ హాల్ లో కవయిత్రి మొల్ల చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి రామాయణాన్ని కేవలం 5 రోజులలో సంస్కృతం నుండి 6 కాండలతో 871 పద్యాలతో

2

వరి రైతుకు ధరా ఘాతం

తుపాన్లతో తగ్గిన దిగుబడి ● తెగుళ్లతో పెరిగిన పెట్టుబడి

2లో

విశాలాంధ్ర - తొట్టంబేడు :

ప్రకృతిని ఎదిరించి.. ఆరుగాలం శ్రమించి... పెట్టుబడి పెట్టి పండించిన వరి ధాన్యానికి ధర లేక రైతులు విలవిల్లాడుతున్నారు. వరుస తుపాన్లతో పంట నష్టపోయి తెగుళ్లతో పోరాటం చేసి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ధాన్యం రైతు కుంగిపోతున్నాడు. చేసిన అప్పులపై వడ్డీ పెరుగుతోంది. వరి ధాన్యం కొనేనాథుడు కరువయ్యాడు. ప్రభుత్వమూ పట్టించుకోవడం లేదు. రైతే దేశానికి వెన్నెముక... రైతులేనిదే రాజ్యం లేదు. పంటలు పండకుంటే ఆహారం లేదు అనే మాటలు రైతులను వెక్కిరిస్తున్నాయి.

భూ సమస్యల పరిష్కార దిశగా రీసర్వే ప్రక్రియ

- కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తొట్టంబేడు: రైతుల భూ సమస్యల పరిష్కార దిశగా రీసర్వే పక్రియ చేస్తున్నామని బోనుపల్లిలో ఇది వరకు రీసర్వే ప్రక్రియలో దొర్లిన తప్పులను సరిచేసి... పక్కాగా రీసర్వే చేపట్టడం జరుగుతుందని తిరుపతి కలెక్టరు డాక్టర్ ఎస్.వేంకటేశ్వర్ చెప్పారు. తొట్టంబేడు మండలం బోనుపల్లి గ్రామంలో గురువారం శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, స్థానిక రైతులతో కలసి కలెక్టరు డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ బోనుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి రీసర్వేపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ... గత మాసంలో రాష్ట వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని... అందులో ముఖ్యమంత్రి, అలాగే మంత్రులు, శాసనసభ్యులు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అత్యధిక శాతం వస్తున్న సమస్యలు భూ సమస్యలే ఎక్కువగా ఉన్నాయని... ఇదివరకు జరిగిన భూ సర్వేలో దొర్లిన తప్పుల వలన గందరగోళం పరిస్థితి ఏర్పడిందని... ఆ తప్పులను సరిచేసి పక్కాగా రీసర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. రీ సర్వే, రెవెన్యూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన సమస్యలు తహసీల్దార్లు, ఆర్ఐలు, వీఆర్వోలు ఆర్డీవో స్థాయిలో క్షేత్రస్థాయిలో రైతులకు సంబంధించిన

2

చిత్తూరులో దోపిడీకి యత్నించిన ఏడు మంది అరెస్ట్

● మూడు దమ్మి తుపాకులు, రెండు కత్తులు స్వాధీనం

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరం గాంధీ రోడ్‌లో పుష్ప కిడ్స్ వరల్డ్ షాప్‌లోకి కత్తులు డమ్మి తుపాకులతో చొరబడి దోపిడీకి యత్నించిన ముఠాకి చెందిన ఏడు మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి మూడు దమ్మి తుపాకులు రెండు కత్తులు స్వాధీనం చేసుకు న్నట్లు జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ తెలిపారు. బుధ వారం ఉదయం నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకోవడం

2

ఒంటరి భక్తులే ఆ గ్యాంగ్ టార్గెట్

- మత్తు మందు ఇచ్చి దొంగతనాలకు పాల్పడడంలో సిద్ధహస్తులు
- కేసును ఛేదించిన పోలీసులు
- గ్యాంగ్ లీడర్ అరెస్ట్

2

2లో

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :

తిరుమలలో ఐదు రోజుల పాటు జరిగిన శ్రీవారి వార్షిక తెప్పోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి.

ముగిసిన శ్రీవారి తెప్పోత్సవాలు

రైతులకు ధరా ఘాతం

(మొదటి పేజీ తరువాయి) గతేడాది చివర్లో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయి. వరుస తుఫానులతో 20 రోజులపాటు భారీ వర్షాలు పడడంతో వరి పంటలు బాగా దెబ్బతిన్నాయి. వరి నాట్లు పోయిన చోట తిరిగి రైతులు నాటారు. దీంతో రైతులపై అదనపు భారం పడింది. వరుసగా తెగుళ్లు సోకడంతో రసాయనిక మందులు వాడాల్సి వచ్చింది. బ్యాంకుల్లో, ప్రైవేటు వ్యక్తుల వద్ద పెట్టుబడి తెచ్చి పెట్టిన పంట చేతికి వచ్చేసరికి దిగుబడి భారీగా తగ్గింది. అంతేగాకుండా ధరలు కూడా పడిపోయాయి. ఎకరా భూమిలో 40 నుంచి 45 బస్తాల ధాన్యం పండేది. అయితే కేవలం 20 బస్తాల దిగుబడి మాత్రమే వచ్చింది. 75 కిలోల బస్తా కేవలం రూ.1,600 ధర మాత్రమే పలుకుతోంది. చేసిన అప్పులు, వడ్డీలు పెరుగుతుండ డంతో రైతులు కళ్లాల్లోనే ధాన్యాన్ని తెగనమ్ముతున్నారు. అయినా కొనడానికి దళారులు ముందుకు రావడం లేదు. ఒకరిద్దరు ధాన్యం కొనుగోలు చేసినా పూర్తి సొమ్ము నెల తర్వాతే రైతుకు చేరుతోంది. వరి పంట వేసిన రైతులు భారీగా నష్టపోయారు. ఎకరానికి రూ.30 వేలు పైగా పెట్టుబడి పెట్టారు. 20 బస్తాల దిగుబడి రాగా ప్రస్తుతం రూ.1,600 మాత్రమే ధర ఉంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. అన్నదాతను ఆదుకుంటాం అనే నేతల మాటలు హామీలు గానే మిగిలిపోయాయి. ఆర్ఎన్ఆర్ ధాన్యం ధర రూ. 2,400 ఉండేది. ప్రస్తుతం రూ.1,650 గా ఉంది. బీపీటీ రకం ధాన్యం రూ.2,300 ఉండగా ప్రస్తుతం 1,600గా ఉంది. బుద్దలు రకం రూ. 1,800 ఉండేది. ఇప్పుడది రూ.1,600 మాత్రమే పలుకుతోంది. భారీ వర్షాలకు తోడు తెగుళ్ల కూడా రావడంతో తెగుళ్ల నివారణ కోసం రైతులు విరివిగా రసాయనిక ఎరువులను పిచికారి చేయాల్సి వచ్చింది. ధాన్యం నిల్వ చేసుకోవడానికి వీలు లేక కళ్లంలోనే ధాన్యం రాశులున్నాయి. కొందరు రైతులు కళ్ళంలోనే ధాన్యాన్ని విక్రయిస్తున్నారు. ఇదే అదనుగా దళారులు ధర తగ్గించి రైతులను మోసం చేస్తున్నారు. ఈ విషయం వ్యవసాయ అధికారులకు తెలిసినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వానికి నివేదిక పంపలేదు. ప్రభుత్వం కూడా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం ఒక ఎత్తయితే, విక్రయించిన ధాన్యానికి నెల తర్వాత దళారులు ధర చెల్లిస్తున్నారు. రైతు పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడినట్లుగా తయారైంది. ప్రభుత్వం హామీలు నీటి మూటలయ్యాయి. ప్రభుత్వం ఇకనైనా స్పందించి వరి రైతుకు గిట్టుబాటు ధర కల్పించి... న్యాయం చేయాల్సి ఉంది.

కవయిత్రి మొల్లకు ఘన నివాళి

(మొదటి పేజీ తరువాయి) తెలుగులో అనువదించారన్నారు. కవయిత్రి మొల్ల 16వ శతాబ్ది కవిగా పేర్కొంటున్నారన్నారు. మొల్ల పై పోతన కవిత ప్రభావం ఎక్కువగా ఉందన్నారు. సమాజం పట్ల చురుకుగా వ్యవహరించే వారని, ఆమె చురుకుదనం, ప్రజ్ఞను గమనించిన రాయలవారు ఆమెకు సన్మానం చేసి 10 ఎకరాల పొలాన్ని బాహుకరించారని, ఇప్పటికీ ఆ పొలాన్ని కుమ్మరి వారి తోట గా పిలుస్తారన్నారు. తిక్కన వారసుల వద్ద కవిత మెళకువలు నేర్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమానికి బిసి వెల్ఫేర్ అధికారి రబ్బానీ బాషా, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్,ముఖ్య ప్రణాళికాధికారి సాంబశివా రెడ్డి, కుమ్మర శాలివాహన జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ దామోదరం,రాష్ట్ర కార్యదర్శి కంచర్ల దేవరాజులు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కార దిశగా రీసర్వే ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి) సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తున్నారో తెలుసుకో వడానికి బోనుపల్లెకు రావడం జరిగిందన్నారు. బోనుపల్లెలో రీ సర్వే వలన జాయి ంట్ ఖాతాలు, వన్ బి సమస్యలు, భాగపరిష్కారం, సాదాబైనాభి అయి సాగులో ఉన్న వారికి పట్టాలు లేకపోవడం వంటి సమస్యలను తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. కాళంగి నది వలన పంట పొలాలు మునిగిపోవడం జరిగిందని రైతులు తెలిపారన్నారు. రోజు వారీ ప్రణాళికతో క్షేత్రస్థాయిలో ఈ గ్రామ సమస్యలను ఏ విధంగా పరిష్కారం చూపాలో ఆర్డీఓ,తహసీల్దారును ఆదేశించడం జరిగిందన్నారు. రైతులతో సమావేశం నిర్వహించి ఎటువంటి అవకతవకలు లేని రీ సర్వే నిర్వహి ంచడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల వలన పంట నష్టపరి హారం కూడా పొందలేకపోయారని... ధాన్య సేకరణ అవకాశం ఉన్న సంబంధిత వ్యవసాయ అధికారుల అవగాహన లోపం వలన ఈ ప్రక్రియ జరగలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు మధుసూదనరావు. మండల సర్వేయరు హరినాథ్, సీనియరు అసిస్టెంటు నారాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన శ్రీవారి తెప్పోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి) చివరి రోజు శ్రీ మలయప్పస్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా తెప్పపై విహరించి భక్తులకు కనువిందు చేశారు. ముందుగా స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను శ్రీవారి నాలుగు మాడ వీధుల్లో ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. రాత్రి 7 గంటలకు విద్యుద్దీపాలతో సర్వాంగసు ందరంగా అలంకరించిన తెప్పపై శ్రీభూ సమేతంగా శ్రీమలయప్పస్వామివారు ఆశీనులై పుష్కరిణిలో ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షించారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చినజీయర్ స్వామి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.వి.ఎన్.భట్టి, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామ చంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఏడు మంది అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి) చిత్తూరు నగరంలో కలకలం రేకెత్తించింది. ఎస్పీ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల కు చెందిన వసుపులేటి సుబ్రహ్మణ్యం ఆర్థికంగా దివాలా తీయడంతో చిత్తూరుకు వచ్చి ఓ ఫర్నిచర్ షాప్ ప్రారంభించి అందులోనూ నష్టాలు రావడంతో ఏదో ఒక విధంగా డబ్బులు సంపాదించాలన్న ఆలోచనతో ఈ దోపిడీకి రూపకల్పన చేసినట్లు చెప్పారు. చిత్తూరు నగరంలో పుష్ప కిడ్స్ షాప్ యజమాని చంద్రశేఖర్ ఆర్థికంగా బాగా ఉన్నట్లు గుర్తించి అతన్ని టార్గెట్ చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా హైదరాబాదులో మూడు డమ్మీ తుపాకులు కొనుగోలు చేసుకుని నంద్యాలకు చెందిన ఇబ్రహీం, నవీన్ కుమార్, సంపత్ కుమార్, అనంతపురం జిల్లా జూరుట్ల రామాపురం గ్రామానికి చెందిన దొమ్మర రామాంజనేయులు, దొమ్మర్ రాజశేఖర్ ,దొమ్మర్ నెట్టికంటయ్య లతో ఒప్పందం కుదుర్చుకుని ఈ దోపిడీకి పథకం వేసినట్లు చెప్పారు. ఇందులో భాగంగా గత రెండు మూడు పర్యాయాలు సుబ్రహ్మణ్యం గాంధీ రోడ్డులో రెక్కీ నిర్వహించి బుధవారం ఉదయం పుష్ప కిట్ షాప్ ముందు తలుపు తెరిచి ఉన్నట్టు గుర్తించి , జీపీ వ్యాన్ లో వచ్చిన ఈ ముఠా నేరుగా షాప్ లోకి చొరబడి షాప్ యజమాని పై దాడికి ప్రయత్నించగా, షాప్ యజమాని చంద్రశేఖర్ తెలివిగా తప్పించుకుని కిందికి వచ్చి షాపు తలుపులు మూసేశారు, ఈ క్రమంలో షాప్ యజమాని భార్య అరుపులతో అప్రమత్తమైన ఈ ముఠా సభ్యులు గోడదూకి పారిపోయే ప్రయత్నం చేయడంతో అక్కడే ఉన్నకొందరు యువకులు లోనికి చేరబడి ముఠా సభ్యుల్లో నలుగురిని చితకబాది తాళ్లతో కట్టేసి నిర్బంధించారు. మిగతా ఇద్దరు పారిపోయారు ఈ సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి వెళ్లి నిర్బంధించిన వారిని అదుపులోకి తీసుకోవడంతో పాటు మిగతా ముగ్గురిని వేర్వేరు ప్రాంతాల్లో అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సంఘటనలో స్థానిక ప్రజలు చొరవ అభినందియమని ఎస్పీ తెలిపారు. ఇందులో ప్రధాన నిందితుడైన సుబ్రహ్మణ్యం పై ఇప్పటికే ఆరు కేసులు ఉన్నట్టు తెలిపారు. డబ్బు కోసమే సుబ్రహ్మణ్యం ఈ దోపిడియత్నానికి పాల్పడాలని, ఈ సంఘటన సంబంధించిఏడు మంది అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపుతున్నట్లుఎస్పీ తెలిపారు.

శ్రీనివాస కళ్యాణోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రుల బృందం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : సీఆర్డీఏ పరిధిలోని టిటిడి ఎస్వీ ఆలయంలో మార్చి 15న జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవం ఏర్పాట్లను గురువారం సాయంత్రం రాష్ట్ర మంత్రుల బృందం పరిశీలించారు. భక్తుల రద్దీకి తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా క్యూలైన్లు, ట్రాఫిక్, పార్కింగ్, లైటింగ్, అలంకరణలు, అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదం, త్రాగునీరు, మజ్జిగ, పారిశుద్ధ్య తదితర పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. కల్యాణ వేదిక ప్రాంగణాన్ని మంత్రుల బృందం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోంమంత్రి వి.అనిత, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రి పి.నారాయణ, టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మీ, ఎం.శాంతారామ్, ఎం.ఎస్.రాజు, ఈవో జె. శ్యామల రావు, డిజిపి సర్వశ్రేష్ఠ త్రిపాఠి, టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, దేవాదాయ శాఖ కార్యదర్శి వినయ్ చంద్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం, ఎస్పీ సతీష్ కుమార్ తదితర అధికారులు పరిశీలించారు.

ఒంటరి భక్తులే ఆ గ్యాంగ్ టార్గెట్

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తమిళనాడులో మూడు జిల్లాల పోలీసులకు చిక్కుకుండా తప్పించుకు తిరుగుతున్న ముఠా, తిరుమల పోలీసులచే అరెస్ట్ గడిచిన జనవరి 5న తిరుమలలో ఓ మహిళకు ఆహారంలో నిద్ర మాత్రలు కలిపి ఇచ్చి భక్తురాలి అభరణాలు దోచుకుని వెళ్లిన వైనంనిందితులు తమిళనాడు విల్లుపురం జిల్లా కు చెందిన విజయ కుమార్(33) , అతని పిన్ని శారద (65) సాంకేతిక ఆధారాల ద్వారా ముద్దాయిలను గుర్తించి అరెస్టు చేసిన టూటౌన్ పోలీసులు నిందితుల నుండి సుమారు 21గ్రాముల బంగారు నగలు, 45 వేలు నగదు, 3 మొబైల్ ఫోన్స్, 6 మత్తు మాత్రలు, మారుతి కారుస్వాధీనం చేసుకొని ముద్దాయిలను జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు అపరిచితులను నమ్మవద్దని భక్తులకు తిరుమల పోలీసుల సూచన చేశారు.

గ్రామ పంచాయతి కార్యాలయము, తిరుచానూరు

రె.క.నెం.10/2025 తిరుపతి జిల్లా: తిరుపతి రూరల్ మండలం: తిరుచానూరు గ్రామ పంచాయతి తేది: 11.03.2025

ప్రైవేటు బస్టాండు మరియు అంగడి గదుల బహిరంగ వేలపు నోటిఫికేషన్

2025వ సంవత్సరము ఏప్రిల్ నెల 01వ తేది మొదలు 2026వ సంవత్సరము మార్చి నెల 31వ తేది వరకు కూడిన ఒక సంవత్సరమునకు తిరుచానూరు గ్రామ పంచాయతికి చెందిన **టూరిస్టు బస్టాండు**, (APSRTC బస్సులు ప్రభుత్వ వాహనములు మరియు ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ వాహనములు మినహాయించి) నందు రుసుము వసూలు చేయు గుత్త హక్కును మరియు వాణిజ్య సముదాయపు అంగడి గదులను నెలవారి బాడుగ పద్ధతిపై ఇచ్చుటకు **2025-2026**వ సంవత్సరమునకు **19-03-2025వ తేది బుధవారము ఉ॥10.00 గం.ల** నుండి **మ॥ 2.00 గం.ల** వరకు తిరుచానూరు గ్రామ పంచాయతి కార్యాలయము నందు గ్రామ పంచాయతి కార్యదర్శి వారిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అనంతరము **సాయంత్రం 3.00 గం.ల** నుండి బహిరంగ వేలము వేయబడును. బహిరంగ వేలము తదుపరి సీల్డు టెండర్లను టెండరు దారుల సమక్షమున తెరువబడును. వేలము నందు మరియు సీల్డు టెండరు నందు హెచ్చుపాట ఏదైతే దానినే పరిగణనలోనికి తీసుకొనబడును. సదరు బహిరంగవేలమును నిలుపుదల చేయుటకు పాక్షికంగా రద్దుపరచుటకు పంచాయతి కార్యదర్శి వారికి అధికారము కలదు.

క్రమ సంఖ్య	గుత్త వివరములు	చెల్లించవలసిన ధరావత్తు	సబ్-రిజిస్ట్రారు/తహసిల్దారు కార్యాలయము నుండి అవసరమగు సాల్వెన్సీ	సాల్వెన్సీ లేనివారు చెల్లించవలసిన ధరావత్తు
1	ప్రైవేటు టూరిస్టు బస్టాండు (APSRTC ప్రభుత్వ వాహనములు మరియు ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ వాహనములు మినహా)	25,00,000/-	25,00,000/-	40,00,000/-
2	20 అంగడి గదులను(గదినెం.11 తప్ప) నెలవారి బాడుగ పద్ధతిపై బహిరంగ వేలము ద్వారా కేటాయించుటకు(8వ నెంబరు గల గదిని నాయిబ్రాహ్మణులకు మాత్రమే కేటాయించడమైనది.)	20,000/-	....	....
	అంగడి గది నెం.11నకు(మెట్ల క్రింద గది)	10,000/-	....	....

చెల్లించవలసిన ధరావత్తు వివరములు

షరా: 1) వేలములో పాల్గొనదలచినవారు గ్రామపంచాయతికి ఎటువంటి బకాయిలు వుండరాదు. ధరావత్తు మొత్తము చెల్లించుటకు జాతీయ బ్యాంకుల నుండి తీసిన డి.డి.లు/బ్యాంకర్స్ చెక్కులు మాత్రమే స్వీకరించబడును డి.డి.లు/బ్యాంకర్స్ చెక్కులు పంచాయతీ సెక్రటరి, గ్రామపంచాయతి, తిరుచానూరు పేరున తీసి వేలమునకు ముందుగా అందజేయవలెను. హెచ్చు పాటదారుని పాటను గ్రామ పంచాయతి వారు ఖాయపరచిన పిదపనే మిగిలిన డిపాజిట్టుదారులకు నిబంధనల మేరకు వారి డి.డిలను వారికి వాపసు చేయబడును. బహిరంగ వేలము పూర్తి అయిన వెంటనే ఒకటవ, రెండవ హెచ్చు పాటదారుల వేలము డిపాజిట్టు మినహా మిగిలినవారికి వారు చెల్లించిన డిపాజిట్టు డి.డి.లు/బ్యాంకర్స్ చెక్కులు వాపసు ఇవ్వబడును. 2) నిర్ణీత డిపాజిట్లు చెల్లించినవారిని మాత్రమే బహిరంగ వేలమునకు అనుమతించ బడును.ఇతరులు బహిరంగ వేలము నందు పాల్గొనుటకు అనుమతించబడదు. మరియు డిపాజిట్టు చెల్లించువారు జి.యస్.టి. నెంబరును కలిగివుండవలెను మరియు పాస్‌పోర్టుసైజు ఫోటో ఒకటిని. మరియు నివాసపు నిర్ధారణ కార్డులు అనగా ఆధార్/ఓటరు కార్డు/డ్రైవింగ్ లైసెన్సు/పాన్‌కార్డు/పాస్‌పోర్టు / రేషన్ కార్డు ఏదేని ఒకటిని అర్జీకి జతపరచి ఇవ్వవలెను. 3) సాల్వెన్సీ అనగా సబ్‌రిజిస్ట్రార్/తహసీల్దార్ కార్యాలయము నుండి పొందిన సాల్వెన్సీ మాత్రమే స్వీకరించబడును. మరియు బ్యాంకు గ్యారంటీ అనగా (సాల్వెన్సీ సర్టిఫికేట్ నందు పొందుపరచబడిన గ్యారంటీ మొత్తము పాటదారుడు చెల్లించని యెడల బ్యాంకువారు పూచికత్తుగా వుండు విధముగా) 4) వేలపుదారుడు వేలము ఖాయపరచిన '7' రోజుల లోపల వేలపు మొత్తము మరియు ప్రస్తుతం పరిగణలో వున్న రేట్ల మేరకు స్టాంపు డ్యూటీని చెల్లించవలెయును.మరియు నిబంధనల మేరకు Income Tax మరియు GST చెల్లించవలెను.

షెడ్యూలు - 1 (ప్రైవేటు బస్టాండు)

రుసుములు వసూలు చేయవలసిన వివరములు

వ.నెం	టూరిస్టు బస్టాండు నందు వసూలు చేయవలసిన వాటి వివరములు	వసూలు చేయవలసిన రుసుము
1	తిరుపతి - తిరుచానూరు తిరుగు ప్రైవేటు బస్సులకు 1కి రోజుకి 1కి	100-00
2	టూరిస్టు బస్సులకు, మెటాడోరు వ్యాను రోజు 1కి	100-00
3	శ్రీ శ్రీనివాసా మాక్సీ క్యాబ్ వ్యాన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లైసెన్స్ పొందిన వారి వద్ద నుండి మాత్రం మెటడోరు వ్యాను రోజు 1కి	70-00
4.	క్వాలిస్, సుమో, ట్రాక్స్, కారు మొదలగు వాహనములకు 1 రోజు 1కి	60-00
5.	జీపు, ట్రాక్టరు మొదలగు వాహనములకు 1 రోజు 1కి	50-00
6.	ఆటో వాహనములకు 1 రోజు 1కి	5-00

గమనిక: బస్టాండు ప్రస్తుతము ఉన్న రీతిలోనే ఫీజులు వసూలు చేసుకొనవలెను. అదనముగా బస్టాండునకు ఎటువంటి సదుపాయములు కల్పించబడవు.

ముఖ్య గమనిక: వేలపు నిబంధనలు వరుస నెం.1 నుండి 35 వరకు కార్యాలయపు పనివేళల యందు వచ్చి తెలుసుకొనవచ్చును.

కె.రామచంద్రారెడ్డి, సర్పంచ్
తిరుచానూరు గ్రామ పంచాయతి

ఆర్. మాధురి, విస్తరణాధికారి (పం.రా & గ్రా.అ)
తిరుపతి గ్రామీణ మండలము & పంచాయితీ కార్యదర్శి, (పూ.అ.భా), తిరుచానూరు గ్రామ పంచాయతి

యూనియన్ బ్యాంక్ దోపిడీ కేసులో అసిస్టెంట్ మేనేజర్ అరెస్టు

ఖాతాదారుల నగలు తనకా పెట్టి రెండు కోట్ల 80 లక్షలు లూటీ

విశాలాంధ్ర-సత్యవేడు : సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించి ఇంటి దొంగల దోపిడీ కేసులో అసిస్టెంట్ మేనేజర్గా పనిచేస్తున్న నిందితుడు ఆరవసూర్యతేజను బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. గురువారం సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సీఐ మురళి ఆధ్వర్యంలో నిందితున్ని మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఈ సంద ర్భంగా సీఐ మురళి మాట్లాడుతూ నాగలాపురం యూనియన్ బ్యాంకు లో చోటు చేసుకున్న బంగారు నగల తాకట్టు రుణాల దుర్విని యోగంపై సంబంధిత డిప్యూటీ రీజినల్ మేనేజర్ బ్రహ్మయ్య నాగలాపురం పోలీస్ స్టేషన్లో గత నెల 21వ తేదీన ఫిర్యాదు చేశారన్నారు. అయితే బ్యాంకు వార్షిక తనిఖీల్లో భాగంగా గత నెల పదవ తేదీ శ్రీరాజకమల్నాయక్ వచ్చిన అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్ ఆరవసూర్యతేజ బ్యాంకు రాకుండా గైర్హాజరు అయ్యార న్నారు. దీంతో ఆడిటర్ ఫోన్లో సంప్రదించగా నేరం ఒప్పుకోవడంతో అవాక్కయ్యారు అన్నారు. ఈ నేపథ్యంలో దీనిపై కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు. బ్యాంకులో నగల తనకా, భద్రపరిచే ఐరన్ సేఫ్లకు కస్టోడి యన్లగా మేనేజర్గా పనిచేస్తున్న తిరైవరాజ్, అసిస్టెంట్ మేనేజర్గా పనిచేస్తున్న ఆరవసూర్యతేజ వ్యవహరిస్తార న్నారు. అయితే బ్యాంకు మేనేజర్గా పనిచేస్తున్న తిరైవరాజ్ బాధ్యతను విస్మరించి నిర్లక్ష్యం వహిం చడం వల్ల దీన్ని ఆసరా చేసుకుని అసిస్టెంట్ మేనేజర్ ఆరవసూర్యతేజ 30 మంది బంగారు నగలను(2634 గ్రాములు) బ్యాంకు నుంచి దొంగతనంగా బయటికి తీసుకెళ్లినట్టు ఆయన చెప్పారు. ఈ క్రమంలో పుత్తూరులోనే ముత్తూట్, ఐఐఎఫ్ ఎల్, మన్నఉరు వంటి ఫైనాన్స్ సంస్థలు, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఊతుకోట మహారాజా, వంటి బ్యాంకులు, ప్రేమలత, విగ్నేష్, సుమన్ వంటి కుదవ దుకాణాల్లో నగలను తాకట్టు పెట్టి ఒక కోటి 35 లక్షల రూపాయలు రుణం తీసుకున్నట్టు ఆయన వివరించారు. ఇదేకాక 11 మంది పేర్లు పైన బంగారు నగలను యూనియన్ బ్యాంకు లోనే పదే పదే మార్చి తాకట్టు పెట్టి దాదాపు ఒక కోటి 30 లక్షల రూపాయలు అసిస్టెంట్ మేనేజర్ కొట్టేసారన్నారు. ఈ మొత్తము రెండు కోట్ల 80 లక్షల రూపాయలను ఆన్లైన్ క్యాసినో జూదంలో పోగొట్టుకున్నట్టు విచారణలో తెలియవచ్చిం దన్నారు. దీనిపై కూడా సైబర్ నిపుణులతో లోతైన విచారణ చేస్తున్నామ న్నారు. బంగారు నగల తాకట్టుకు సంబంధించిన రసీదులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా బంగారు నగల రికవరీ సంబంధించి చర్యలు ఉంటుందన్నారు. సస్పెండ్ అయిన గూడూరుకు చెందిన అసిస్టెంట్ మేనేజర్ ఆరవసూ ర్యతేజ 2023 మే నెలలో బెంగళూరు నుంచి నాగలాపురంకు బదిలీ అయినట్టు ఆయన పేర్కొన్నారు. అలాగే తమిళనాడు సేలంకు చెందిన బ్యాంక్ మేనేజర్ తిరైవరాజ్ పాత్రపై కూడా విచారణ జరుపుతున్నామ న్నారు. ఆన్లైన్ ఆటలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచిం చారు. బ్యాంక్ మేనేజర్లే ఇందులో చిక్కుకుని కేసు నమోదైన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కాగా సస్పెండ్కు గురై అరెస్టు చేసిన అసిస్టెంట్ మేనేజర్, నిందితుడు ఆరవ సూర్యతేజను కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్టు చెప్పారు. ఈ సమావేశంలో నాగలాపురం ఎస్ఐ సునీల్ తదితరులు ఉన్నారు.

భారతీయ జనతా పార్టీలో చేరిన మురళి రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో శానంభట్ల గ్రామస్తులు మురళి రెడ్డి గురువారం బిజెపి లో చేరారు. ఇదివరకే భారతీయ జనతా పార్టీలో చేరిన డి.వి.రమణ ను స్థానిక పార్టీ ముఖ్య నేతల ఆధ్వర్యంలో బిజెపి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా బిజెపి ముఖ్య నేతలు మాట్లాడుతూ చంద్రగిరిలో భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ముఖ్యంగా యువ నాయకులు పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. దేశ రక్షణ కోసం ఏర్పడిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని వారు తెలిపారు. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో ప్రతి గడపకు చేరేలా కృషి చేయాలని వారు సూచించారు. అనంతరం మురళి రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానని, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మునిగంగి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్రమణ్యం యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట ముని, మురళి రెడ్డి మరియు డి.వి.రమణ దుశాలవతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ మండలాధ్యక్షులు దొరస్వామి, దీన దయాల్ నాయుడు, నవీన్ కుమార్ రెడ్డి, రూపేష్ కుమార్, హిందూ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : తడ శ్రీకాళహస్తి రహదారియందు గురువారం మండలంలోని వెస్ట్ వరత్తూరు వద్ద పెట్రోల్ బంక్ సమీపాన జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. ప్రమాదానికి సంబంధించి ఎస్ఐ విశ్వనాథ్ నాయుడు అందించిన సమాచారం మేరకు వివరాలు శ్రీకాళహస్తి రూరల్ మండలం రామాపురం గిరిజన కాలనీకి చెందిన సుబ్బరామయ్య కుమారుడు రమణయ్య ఈయన భార్య రజినమ్మ లు ద్విచక్ర వాహనంపై వరదయ్యపాలెం మండలం పెద్ద పాండూరు గ్రామ గిరిజన కాలనీకి బంధువులు ఇంటికి వెలుచుండగా మార్గమధ్యంలో వెస్ట్ వరత్తూరు రహదారి యందు పెట్రోల్ బంక్ సమీపాన కంటైనర్ లారీ వెనక భాగము నుంచి ఢీ కొనడంతో రజినమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. రమణయ్య, సుబ్బరామయ్య ప్రథమ చికిత్స నిమిత్తం శ్రీ కాళహస్తి పట్టణంలో ఉన్న ఎంజీఎం ప్రైవేట్ హాస్పటల్ కు తీసుకువెళ్లారు, జరిగిన సంఘటనపై ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

వైసీపీది "యువత పోరు కాదు.. దగా పోరు

విశాలాంధ్ర - పలమనేరు : వైసీపీ "యువత పోరు" పేరుతో తలపెట్టిన కార్యక్రమం చాలా హాస్యాస్పదంగా ఉందని పలమనేరు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు మురళి అన్నారు. పలమనేరు టీడీపీ కార్యాలయంలో టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు గురువారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మురళి మాట్లాడుతూ 2014- 2019 అప్పటి టిడిపి పాలనలో 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయెంబర్స్ మెంట్ ఇస్తే.. జగన్ రెడ్డి పాలనలో దానిని కుదించి కాలయాపన చేస్తూ 7 లక్షల పేద విద్యార్థులను మోసగించిందని విమర్శించారు. ఈ విషయం పై వైసిపి నేతలు సిగ్గు లేకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పెట్టిన బకాయిల కారణంగా డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ట్రిబుల్ ఐటీ ఇతర కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు ఎన్నో కష్టాలు పడ్డారని గుర్తుచేశారు. ఉన్నత విద్య చదివే అవకాశం లేకుండా విద్యార్థులు ఎన్నో ఉద్యోగ అవకాశాలు కోల్పోయార న్నారు. ఐదేళ్లలో ఏడాదికి నాలుగు విడతలు ఎగ్గొట్టి కేవలం ఫీజులకే 4,271 కోట్ల రూపాయలు బకాయిలు పెట్టింది ఎవరని ప్రశ్నించారు. చెల్లించని ఫీజులకు కూడా పెద్ద పెద్ద ప్రకటనలు ఇచ్చి దగా చేసింది వైసీపీ ప్రభుత్వం అన్నారు. మీ మాయ మాటలు నమ్మే పరిస్థితుల్లో నేటి యువత లేదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సునీల్ రాజు, సతీష్ కుమార్, యశ్వంత్, మహేష్ బాబు, బాలవిన్, మురళి ,కుమార్ అనిల్ కుమార్, గణేష్ ,గణేష్ కుమార్ పాల్గొన్నారు.

కవయిత్రి మొల్లమాంబ 560వ జయంతి

విశాలాంధ్ర - తిరుపతి : తేనె సోక నాలుక తియ్యనగు రీతిలో రచన వుండాలని కవిత్వానికి నిర్వచనం చెప్పి సరళ సుందరమైన శైలిలో రామాయణాన్ని తెలుగు ప్రజలకు కానుక ఇచ్చిన కవయిత్రి మొల్లమాంబ అని తిరుపతి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు సాకం నాగరాజ కొనియాడారు. మొల్లమాంబ 560 వ జయంతి సందర్బంగా గురువారం ఉదయం మహతి మందిరం కూడలిలోని కవయిత్రి విగ్రహానికిపూలమాలలు వేసి కుమ్మరి సామాజిక వర్గంలో జన్మించిన మహిళా శిరోమణి మొల్ల అని -బి సి సంఘర్షణ సమితి అధ్యక్షుడు అక్కినపల్లి లక్ష్మయ్య, మొల్లమాంబ విగ్రహ కమిటీ చైర్మన్ కేశవులు, వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎం. నాగార్జున, సాహితీ విమర్శకులు గరికపాటిపాటి రమేష్ బాబు, ఎన్. ముని లక్ష్మి తదితరులు నివాళులు అర్పించారు.

ల్యాబ్ టెక్నీషియన్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవసందర్భంగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు వివిధ డిపార్ట్మెంట్లలలో, ఉత్తమ సేవలు అందించిన, ల్యాబ్ టెక్నీషియన్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు..ల్యాబ్ టెక్నీషియన్లు దారా దేవసేన , కోమురు గిరిధర్ ,షేక్ మౌలాలి , జయలక్ష్మి , సయ్యద్. షహరోజ్ .బాబు రావు లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ వైద్య వృత్తిలో విశేష సేవలు అందిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లకు సన్మానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ షరీనా ,ఆర్ ఎం ఓ డాక్టర్ రవికుమార్, డాక్టర్ రాజా, కమల్ రాజా, ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు ప్రగతి కార్యవర్గ సభ్యులు కోట వెంకటేశ్వర్లు , పి. శ్రీనివాసులు పోతిరెడ్డి పెంచలయ్య, గోల్డ్ షాప్, మల్లికార్జున్ ,సంచి ముని ప్రసాద్, విజయ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండల పరిధిలోని కొండాగుంట గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల నందు రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు విద్య సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఏర్పరుచుకొని , లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. చదువు తోనే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి. చోళవరం గిరిబాబు , పామంజి నాగరాజా రెడ్డి. స్వర్ణారాజశేఖర్ రెడ్డి., ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వైద్యం శాంతారామ్ పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారామ్ పుట్టినరోజు గూడూరు టిడిపి పార్టీ కార్యాలయంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు వెల్లడించారు. గూడూరు పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో వైద్యం శాంతారామ్ పుట్టినరోజు సందర్భంగా నాయి బ్రాహ్మణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గోపాల్ ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ సంఘం గూడూరు నూతన కమిటీని ఎన్నుకున్నారు .అనంతరం నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు నాయి బ్రాహ్మణులు అండగా ఉన్నారని నాయీ బ్రాహ్మణులు అభివృద్ధికి టిడిపి అనేక పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. గోపాల్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం సంతోషంగా ఉందని అందరం పార్టీ ప్రతిష్టతకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్, మస్తాన్ గురునాథం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ముగిసిన సిద్ధార్థ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పుత్తూరు: సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలల్లో రెండు రోజులుగా జూబ్లీహియేషన్ వేడుకల్లో భాగంగా అట్టహాసంగా ప్రారంం ్కుయినాయి ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సుదర్శన్ రావు విచ్చేసినారు ఈ సందర్భంగా సుదర్శన్ రావు మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు బీటెక్ విద్యార్థులంతా కళాశాలలో చదువుతున్నప్పుడు విద్యార్థిని దేశాల్లో ప్రయోగాత్మకంగా ప్రాక్టికల్స్ మీద దృష్టి సాధించి తమ కెరీర్ ను ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లేందుకు కృషి చేయాలని అలాగే కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు సాఫ్ట్ వేర్ మీద దృష్టి పెట్టకుండా కోచింగ్ రాస్తూ ప్రాబ్లెమ్ సొల్యూషన్ మీద పనిచేయాలని పారిశ్రామిక వేతనాలగా ఎదగాలని అలాగే ఎలక్ట్రికల్స్ విద్యార్థులు సెమీ కండక్టర్ టెక్నాలజీ మీద దృష్టి పెట్టాలని భవిష్యత్తులో లక్షల కోట్ల పెట్టి పెట్టుబడులు రాబోతున్నాయని కోర్ బ్రాంచ్ లైనా ఎలక్ట్రికల్ మెకానికల్ సివిల్ విద్యార్థులు కన్ కన్స్ట్రక్షన్ మరియు విద్యా రంగంలో రాణించి సాఫ్ట్వేర్ ప్రాజెక్టులు ప్రారంభించాలని కోరారు జూబులేషన్ వేడుకల్లో అందులో కలర్ ఫుల్ ఎంజాయ్ మెంట్ తో సంతోషంగా ఉండాలని సంతోషాన్ని వ్యక్తం చేశారు సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ అశోక్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు అకాడమిక్ తో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అప్పుడే శారీరకంగా దుర్గంగా ఉంటారని తెలిపారు విద్యార్థులు చదువుతోపాటు ఇలాంటి వాటిలో దృష్టి సారిస్తే సంతోషంగా ఉల్లాసంగా ఉంటారని అందరిని సంతోషంగా గడపాలని కోరారు విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఎంజాయ్ చేసిన చదువు పట్ల దృష్టి సాధించాలని తద్వారా తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు యాంకర్ భాను శ్రీ విచ్చేసిని విద్యార్థులు డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ శ్రోతలను అలరించారు విద్యార్థులు తమ కెరియర్లో ప్రతిభ కనపరిచిన వారికి అవార్డులు ప్రధానం చేశారు బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ డిప్లమా క్యాటగిరి భార్గవి ఈసీఈ సైటెక్ బీటెక్ నందిని హెడ్ సిస్టెక్ బిటెక్ రాజశేఖర్ యాదవ్ ఎంబీఏ మౌనిక బెస్ట్ ఫెర్ ఫార్మర్ ఉత్తమ ప్రతిభ జ్యోషన శ్రీ ఈసిఇ వీరికి మెడల్స్ సర్టిఫికెట్ ట్యాబును వైస్ ఛానస్ సుదర్శన్ రావు తో పాటు అశోక్ రాజు ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి జనార్ధన్ రాజు వైస్ ప్రిన్సిపాల్ గోపీనాథ్ అందజేశారు ఈ కార్యక్రమంలో చైర్మన్ అశోక్ రాజు వైస్ చైర్మన్ సుదర్శన్ రావు ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి జనార్ధన్ రాజు రమేష్ వైస్ ప్రిన్సిపాల్ గోపీనాథ్ హీరోయిన్ మినల్ యాంకర్ భాను శ్రీ హెచ్ఓడి లో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

పక్కాగృహ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలంలో పక్కా గృహ నిర్మాణాల చేపట్టిన బిసి,ఎస్సీ,ఎస్టి లబ్దిదారులకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సాయం అందిస్తున్నట్టు స్థానిక గృహ నిర్మాణ శాఖ ఇన్చార్జి ఏఈ భానుప్రకాష్ పేర్కొన్నారు.ఇందులో భాగంగా గృహ నిర్మాణం చేపట్టిన బిసి,ఎస్సీ లబ్దిదారులకు ఒక్కొక్కరికి 50వేల రూపాయలు,ఎస్టి లబ్దిదారులకు 75 వేల రూపాయలను ప్రభుత్వం అదనంగా మంజూరు చేస్తుందన్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న పక్కా గృహాలకు ప్రభుత్వం ఒక లక్ష 80000 రూపాయలను విడుదల చేసిందన్నారు.ప్రస్తుతం ఈ ఆర్థిక సాయం దీనికి అదనమన్నారు.మండలంలో 598 పక్కా గృహాలు వివిధ స్థాయిలో నిర్మాణ దశలో ఉందన్నారు. ఇవన్నీ కూడా మే నెలకరంతంా పూర్తి చేయాల్సి ఉందన్నారు.ఈ అదనపు ఆర్థిక సాయం సద్వినియోగం చేసుకొని లబ్దిదారులు పక్కా గృహ నిర్మాణాలను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆయన కోరారు.

ఇంటర్ పరీక్షకు 901 మంది గైర్హాజరు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పబ్లిక్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయని, గురువారం జరిగిన పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 32,187 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆర్ఐఓ జీ.వి.ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 86 జనరల్, 12 ఒకేషనల్ కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కెమిస్ట్రీ పేపర్ -1, కామర్స్ పేపర్ -, సోషియాలజీ పేపర్ -1, ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్ పేపర్ -1 ఒకేషనల్ పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు జనరల్ 31,898 మంది, ఒకేషన్లో 1,190 మంది మొత్తం 33,088 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా జనరల్లో 780, ఒకేషన్లో 121 మంది, మొత్తం 901 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షా రాస్తున్న విద్యార్థుల కోసం అన్ని సౌకర్యం కల్పించామని ఆర్ఐఓ ఆ ప్రకటనలో తెలిపారు.

స్వర్ణ నారావారిపల్లె క్లస్టర్లో భారీ స్కామ్

విశాలాంధ్ర - చంద్రగిరి: స్వర్ణ నారావారిపల్లె క్లస్టర్ లో ప్రతి ఇంటికి ఉచిత సోలార్ సిస్టమ్ అమర్చమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. సోలార్ అమర్చడంలో విద్యుత్ అధికారులు అత్యుత్సాహం చూపిస్తూ ఆ క్లస్టర్ లోని ఎ.రంగంపేటలో నివాసం ఉండే ఇళ్లకు సోలార్ అమర్చకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టిన షెడ్డులకు సోలార్ ఏర్పాటు చేశారు. ఏ.రంగంపేటలో కోట్లాది విలువైన ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలకు సోలార్ ఏర్పాటు చేసిన అధికారులు. ఇది వరకే అక్రమ నిర్మాణాలకు విద్యుత్ మీటర్లు తొలగించమని వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేసిన రెవెన్యూ, పంచాయతీ అధికారులు. అక్రమ నిర్మాణాలకు విద్యుత్ అధికారులు దగ్గరుండి సోలార్ ఏర్పాటు చేయడంలో మతలబు వేమిటో ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి కలలు కన్న స్వర్ణ నారావారిపల్లె అంటే అక్రమ నిర్మాణాలకు సోలార్ ఏర్పాటు చేయడమా..? అంటూ అవాక్కవుతున్న ప్రజలు. నిజమైన లబ్దిదారులకు సోలార్ ఏర్పాటు చేయమంటే అలస్యం అవుతుందని చెబుతున్న విద్యుత్ అధికారులు. అక్రమ సోలార్ ప్లాంట్ ఏర్పాటు పై చర్యలు తీసుకోవాలంటే డిమాండ్ చేస్తున్న స్థానికులు.

458 వ నేత్రదాతగా సోమిశెట్టి అనసూయమ్మ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేటకు చెందిన ఆచార్య భరద్వాజ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న నేత్రదాన మహోద్యమంలో భాగంగా, సూళ్లూరుపేట, బాపూజీ వీధి వాస్తవ్యులు సోమిశెట్టి అనసూయమ్మ (89 సం) మరణానంతరం వారి కార్నియాలను, వారి కుటుంబ సభ్యుల అంగీకారంతో సేకరించి చెన్నై శంకరనేత్రాలయ వారికి అందజేయడం జరిగింది. వీరు మరణించినా నేత్రదానం ద్వారా ఇద్దరు శరీరాలలో జీవించే ఉంటారు. ఆచార్య భరద్వాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న నేత్రదాన మహోద్యమంలో వీరు 458వ నేత్రదాత గా నిలిచారు అని భరద్వాజ సేవా సంస్థ సభ్యులు ఎం.ఎం. చంద్రబాబు తెలిపారు.

పిఠాపురంలో జరుగు ఆవిర్భావ సభకు తరలి వెళ్లిన జనసైనికులు

విశాలాంధ్ర - పుంగనూరు: జనసేన పార్టీ జాతీయ అధ్యక్షులు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పిఠాపురంలో ఈనెల 14న జరుగు జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు పుంగనూరు నుండి జనసైనికులు నియోజవర్గ జనసేన నాయకులు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 20 కార్లలో తరలి వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు విరుపాక్షి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పుట్టిన పార్టీ జనసేన పార్టీ అన్నారు పార్టీ ఏర్పడి 12 సంవత్సరాలు కావడం అంటే ఎంతో పట్టుదల శ్రమ ఉంటే తప్ప సాధ్యపడదు అన్నారు ఎన్ని ఇబ్బందులు వచ్చినా అధికార పార్టీల నుండి ఈ 12 ఏళ్ల కాలంలో ఎన్ని ఒత్తులు వచ్చిన తల్గొగ్గ కుండా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పార్టీని కాపాడుకుని ముందుకు పోవడం జరిగిందన్నార అందువ లన 12 ఏళ్ల నాటికి అధికార ఫలితం దక్కి మా లక్ష్యానికి చేరుకొని ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి జరుగుతుం దన్నా రు ఈ కార్యక్రమంలో జనసైనికులు హరినాయక్ బాలాజీ నాయక్ రేవంత్ నాయుడు నాగరాజు నాయక్ వెంకటేష్ బొట్టు శీన పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట ఇచ్చారు - పనులు ప్రారంభించారు

ఎమ్మెల్యే చొరవతో వేమాపురం రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద పనులు ప్రారంభం

విశాలాంధ్ర - పుత్తూరు: వడమాల పేట వడమాల పేట మండలంలోని వడమాలపేట - అప్పలాయగుంటకు వెళ్లే మార్గం లో వేమాపురం గ్రామ సమీపంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షాకాలంలో తరచుగా నీరు నిల్వ చేరి ప్రజలు రాకపోకకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఇటీవల కురిసిన వర్షాలకు ఆ ప్రాంతాన్ని సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు విని, రైల్వే, ఆర్ అండ్ బి అధికారులకు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదేశాలతో స్పందించిన అధికారులు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నే గత రెండు రోజులుగా రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభించి, త్వరగతిన పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.

హర్షవర్ధన్ రెడ్డికి పీహెచ్‌డీ ప్రకటించిన విఐటి

విశాలాంధ్ర - తిరుపతి : జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ - ఇండియా అంతర్జాతీయ కమిషన్ చైర్మన్ ఎన్ బి హర్షవర్ధన్ రెడ్డికి ప్రఖ్యాత వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విఐటి) పి హెచ్ డి ప్రకటించింది. మేనేజ్‌మెంట్ విభాగంలో ప్రొఫెసర్ డి. అశోక్ మార్గదర్శకత్వంలో ఆయన "ది ఎఫెక్ట్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూరియల్ ఓరియంటేషన్ ఆన్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ - మోడరేటింగ్ రోల్ ఆఫ్ ట్రస్ట్ అండ్ కమిట్మెంట్" అనే అంశంపై పరిశోధన చేశారు.ఈ పరిశోధన సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి, వ్యాపార వ్యూహాలు, నూతన వ్యాపార మోడళ్ల ప్రభావం వంటి కీలక అంశాలను లోతుగా విశ్లేషించింది. వ్యాపార సాహసోపేత ధోరణులు, నమ్మకం, కట్టుబా టు వంటి అంశాలు ఎంఎస్ఎంఈ పనితీరుపై ఎలా ప్రభావం చూపుతాయన్న దానిపై విలువైన పరిశోధనాత్మక సమాచారాన్ని అందించింది. డాక్టర్ ఎన్ బి హర్షవర్ధన్ రెడ్డి ఇప్పటికే వ్యాపార రంగం, యువత నాయకత్వ అభివృద్ధి, ప్రజా విధానాలు, అంత ర్జాతీయ భాగస్వామ్యాలు వంటి అనేక రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నారు. ఈ పరిశోధనతో నూతన వ్యాపార ప్రయత్నాలు, పారిశ్రామిక వృద్ధి, ప్రభుత్వ విధానాల రూపకల్పన వంటి విభాగాల్లో కొత్త ఆలోచనలను అందించగలరు. ఈ గొప్ప విజయం సాధించినందుకు ఆయనకు పలువురు అభినందనలు తెలియజేశారు.

స్విమ్స్ యూనివర్సిటీలో మత ప్రాతిపదికన డాక్టర్ల నియామకాలు రద్దుచేయాలి

విశాలాంధ్ర - తిరుపతి : స్విమ్స్ యూనివర్సిటీ లో మార్చ్ 8 తేదీన 34 పోస్టులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ పోస్టులకు నోటిఫికేషన్లో కేవలం హిందువులు కు మాత్రమే అర్హులు అని పేర్కొనడం రాజ్యాంగ విరుద్ధంగా అని విద్యార్థి సంఘాల నాయకులు స్విమ్స్ యూనివర్సిటీ డైరెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. విద్యా, వైద్య సంస్థలు రాజ్యాంగ బద్ధంగా నడుస్తాయి అని, లౌకిక సంస్థల లో ఇలాంటి మత ప్రాతిపదికంగా నియామ కాలు నోటిఫికేషన్ ఇవ్వడం టీటీడీ ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా ఉందని వారు అన్నారు. మత వివక్షత వీడి, రాజ్యాంగ బద్ధంగా అర్హులు అయినా వారందరికీ అవకా శాలు కల్పించాలని వారు డిమాండ్‌చేశారు. వీసీ తో చర్చలు జరిపి ఇంటర్వ్యూ లు వాయిదా వేయాలని కోరడంతో వాయిదా వేయడం జరిగింది అని నాయకులు తెలి పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చలపతి, జిల్లా కార్యదర్శి రవి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు ఉదయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, భార్గవ్, బాలాజీ, చెన్నకేశవులు పాల్గొన్నారు.

రూ. 45లక్షల విలువ గల ఎర్రచందనం స్వాధీనం

ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు - కారును స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరు అటవీ ప్రాంతంలో అక్రమ రవాణా చేస్తున్న 112 ఎర్రచందనం దుంగలతో పాటు, రవాణాకు ఉపయోగించిన కారును తిరుపతి ఎర్రచందనం టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకుని, దీనికి సంబంధించి ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేశారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్ సుబ్బారాయుడు గారు ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీఎస్పీ (ఆపరేషన్స్) జి. బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ కేఎస్ కే లింగాధర్ టీమ్ స్థానిక అటవీ అధికారులు వడమాలపేట, నారాయణవనం ఎఫ్బీఓలు కుమారస్వామి, నూర్ అబ్బాలాల్ ల సహకారంతో పుత్తూరు మీదుగా నారాయణవనం వరకు ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటూ వెళ్లారు. బుధవారం తిరుమలకుప్పం మెయిన్ రోడ్డులోని రామసముద్రం గ్రామం వద్ద వాహనాలను తనిఖీ చేపట్టారు. వాహనాల తనిఖీలను గమనించిన ఇద్దరు వ్యక్తులు వారి వాహనం దిగి పారిపోవడానికి ప్రయత్నించారు. టాస్క్ ఫోర్సు పోలీసులు వెంటనే స్పందించి, వారిని వెంబడించి పట్టుకున్నారు. వాహనం తనిఖీ చేయగా అందులో 112ఎర్రచందనం దుంగలు లభించాయి. వీటి విలువ సుమారు రూ. 45లక్షలు ఉంటుందని అంచనా వేశారు. దుంగలతో పాటు స్మగ్లర్లను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించగా, ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కనకదుర్గ సేవలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: విజయవాడలో వెలసిన కనకదుర్గ అమ్మవారిని గురువారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి రాజమహేంద్రవరం నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ తో దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం కనకదుర్గ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఎస్వీయూలో జీవ వైవిధ్య సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఎస్వీయూలో "శేషాచలం - జీవ వైవిధ్యం" అనే అంశంపై ఎన్ఎస్ఎస్, అక్షర ఫౌండేషన్ సంయుక్తంగా మార్చి 17 సోమవారం సదస్సును నిర్వహించనున్నాయి. ఆంధ్రప్రదేశ్ జీవ వైవిధ్య చైర్మన్ నీలాయపాలెం విజయకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ సదస్సు గోడపత్రికను వర్సిటీ వీసి చాంబర్లో ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిపై ఉన్న వివిధ రకాల జీవుల వైవిధ్యము, జాతుల వైవిధ్యం, జన్యు వైవిధ్యం. పర్యావరణ వైవిధ్యం లు ఆరోగ్యకరమైన జీవ, పర్యావరణ వ్యవస్థలను నిర్వహించడానికి, మానవ శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడానికి, పర్యావరణ సవాళ్లను పరిష్కరించడానికి జీవవైవిధ్యాన్ని అర్థం చేసుకోవడం వలన సాధ్యమవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ పరిశోధనాభివృద్ధి డీన్ ఆచార్య నరసింహ, అక్షర ఫౌండేషన్ అధినేత మద్దినేని హరిబాబు, ఎస్వీయూ కోఆర్డినేటర్స్ డా పాకనాటి హరికృష్ణ, డా పత్తిపాటి వివేక్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో నే సమాజంలో గుర్తింపు

- గూడూరు డిఎస్పీ గీతా కుమారి

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు రెండో పట్టణ పరిధిలోని జానకి రామ్‌పేటలో ఉన్న ఏపీ బాలికల గురుకుల పాఠశాల నందు ఆరవ వెంకటమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థి నిలు కు గూడూరు డిఎస్పీ గీతా కుమారి చేతుల మీదుగా విద్య సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతోనే సమాజం లో గుర్తింపు అని పేర్కొ న్నారు.ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఏర్పరచుకొని , లక్ష్యం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అరవ వెంకటమ్మ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆరవ పార్వతయ్య, తిరుపతి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు,, కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సాగరమాల రహదారిపై రైతుల ఇబ్బందుల పరిశీలన

విశాలాంధ్ర-చిల్లకూరు: వరగలి క్రాస్ రోడ్డు నుండి తూర్పు కనుపూరు వరకూ నిర్మాణంలో ఉన్న రహదారి వలన రైతులు మరియు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పలు ఇబ్బందులను జాతీయ రహదారుల పర్యవేక్షణ సంస్థ అధికారుల దృష్టి కి గురువారం తిరుపతి యంపి గురుమూర్తి సూచనలతో మండల వైఎస్సార్ కాంగ్రెస్ కన్వీనర్ యద్దల మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో తీసుకుని రావడం జరిగింది. పారిచెర్లవారిపాళెం, తిప్పగుంట పాళెం, తిక్కవరం, కలవకొండ, చింతవరం , బల్లవోలు, ఉడతా వారిపాళెం, అంకులపాటూరు , వల్లిపేడు , వల్లమాల మరియు కొత్తపాళెం గ్రామాల వద్ద అండర్ పాసులు, సర్వీసు రహదారుల నిర్మాణం , ఇబ్బందులు , అవస రాలను అయా గ్రామాల రైతులు, ప్రజలు, నాయకులు మరియు కార్యకర్తలు అధికారులకు చూపించి పలు అర్జీలను సమర్పించారు. పార్టీలకు అతీతంగా నాయకులు రైతులు పాల్గొన్నారు. పార్టీలు వేరైనా రైతులు, ప్రజలు తమ ఐకమత్యం చూపించారు. యంపి ప్రతినిధులు, జాతీయ రహదారి అథారిటీ అధికారులు, కన్సల్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విభ ఇంగ్లీష్ వర్డ్ పవర్ ఛాంపియన్ షిప్ రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి జాతీయ సైన్స్ వారోత్సవాల్లో మీకు నచ్చిన శాస్త్రవేత్త అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులను తలపా దామోదరం రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణం, కుమారస్వామి తిప్ప నందు గల మున్సిపల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు చదువుతున్నటువంటి విద్యార్థులు విభ ఇంగ్లీష్ వర్డ్ పవర్ ఛాంపియన్ షిప్ రాష్ట్ర స్థాయి పోటీలలో శ్రీకాళహస్తి నుంచి ఎస్.కె అబ్దుల్ ఘని అను విద్యార్థి రాష్ట్రస్థాయిలో 3 వ ర్యాంకు సాధించడం, అదేవిధంగా జిల్లాస్థాయి సైన్స్ వారోత్సవాల్లో భాగంగా మీకు నచ్చిన శాస్త్రవేత్త అనే అంశం పై వ్యాసరచన పోటీలలో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన షేక్ హుస్నా వారిని దుశ్శాలువాతో, విద్యాసామాగ్రి అందించి ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో చదువులో బాగా రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ ఇన్చార్జ్ ఎస్.కె. అన్వర్ హుస్సేన్, తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరిముల్లా, కెకెసి నియోజకవర్గ అధ్యక్షులు ఫక్రుద్దీన్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ మైనారిటీ యువజన అధ్యక్షులు ఎస్.కె సలీం, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎస్.కె.జిలాని, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల డిపిఆర్ కొరకు కుప్పంలో పర్యటించిన సింగపూర్ బృందం

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం పురపాలక సంఘం అభివృద్ధికి సంబంధించి డి.పి.ఆర్. తయారు చేయుటకు సుర్బాన జుర్జ్ కన్సల్టెన్సీ, సింగపూర్ వారు కుప్పం పురపాలక సంఘం పరిధిలోని హరిత రిసార్ట్, కుప్పం జమిందార్ పార్క్, డి.కే.పల్లి పార్క్, బస్టాండు, ఎన్. టి. ఆర్. స్టేడియం, కొత్తపేట మార్కెట్ కాంప్లెక్స్ మరియు పట్టణములోని 11 ప్రధాన కూడళ్లలో పర్యటించి ఆ ప్రదేశాలను పరిశీలించారు అని కుప్పం మున్సిపల్ కమీషనర్ వి.శ్రీనివాస రావ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, కుప్పం అర్బన్ సి ఐ వి.శంకరయ్య పురపాలక సంఘ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల మర్యాదగా నడుచుకోవాలి

విశాలాంధ్ర - పాకాల : ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని సీఐ సుదర్శన ప్రసాద్ పేర్కొన్నారు.గురువారం పాకాల మండలం లోని దామల చెరువులోని ఆటో డ్రైవర్లకు సిఐ సుదర్శన ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు మహిళా ప్రయాణికులు పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని,అలాగే ఆటోలకు రిజిస్టర్ పోలీస్ నెంబర్ ఉండాలని తెలిపారు.డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సు కలిగి యూనిఫారం ధరించాలని,వాహనం ఆర్.సి తప్పనిసరిగా పెట్టుకోవాలని అన్నారు.నియమ నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

శ్రీసాయి సత్సంగ నిలయంలో శ్రీ మహా లక్ష్మి అమ్మవారి సర్వ సౌభాగ్య సిద్ధి హెూమం

విశాలాంధ్ర - గూడూరు : శ్రీ శ్రీ విజయ దుర్గ పీఠాధిపతుల వారి దివ్య ఆశీస్సులతో శ్రీ క్రోధినామ సంవత్సర ఫాల్గుణ మాస గురువారం సాయంత్రం నాలుగు గంటల మొదలు పౌర్ణమి తిథి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి జయంతిని పురస్కరించుకుని 108 పర్యాయాలు శ్రీ సూక్త పారాయణ సహిత మూల మంత్ర హెూమంతో గూడూరు లోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఉపపీఠం నందు శ్రీ మహా లక్ష్మి అమ్మవారి సర్వ సౌభాగ్య సిద్ధి హెూమం నిర్వహించారు. సాయి సత్సంగ నిలయం నిర్వాహకులు డాక్టర్ కోట సునీల్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో శ్రీ మహా లక్ష్మి దేవి సంపద, ఐశ్వర్యం, సౌభాగ్యం, ఆరోగ్యం, ధనవృద్ధి, కుటుంబ శ్రేయస్సు కలుగజేసే దేవత. సర్వ సౌభాగ్య సిద్ధి హెూమం ద్వారా అమ్మవారి కృపను పొందేందుకు, సకల శుభఫలాలు సంతరించుకునేందుకు యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోట సునీల్ కుమార్ స్వామి మాట్లాడుతూ ఈ శ్రీ మహాలక్ష్మి హెూమం వలన కుబేర లక్ష్మీ కటాక్షం లభిస్తుందన్నారు.. అఖండ ధనప్రాప్తి, వ్యాపార వృద్ధి కలుగుతుంది. కుటుంబ సౌఖ్యం, ఆరోగ్యపుష్టి పెరుగుతుంది. అష్టైశ్వర్యాలు, సకల సంపదలు సిద్ధిస్తాయి. పాప విమోచనం, కార్మిక బాధలు తొలగిపోతాయన్నారు.

విచ్చలవిడిగా బెల్టు షాపులు

విశాలాంధ్ర - పూతలపట్టు: పూతలపట్టు మండలంలో బెల్ట్ షాపులకు కొదవేలేదు మద్యం షాపులు ఉన్నా లేకపోయినా బెల్ట్ షాపులు ఉదయం నాలుగు గంటల నుండి పగలు రాత్రి తేడా లేకుండా కొనసాగుతున్నాయి, ప్రభుత్వం ద్వారా నడిచే మద్యం షాపులు నిర్ణిత సమయంలో కొనసాగుతున్నాయి, కానీ మండలంలోని పలు గ్రామాలలో బెల్ట్ షాపులు పగలు రాత్రి తేడా లేకుండా మద్య అమ్మకాలు కొనసాగిస్తున్నాయి, మండలంలోని వావిల్‌తోట, ఎం బండపల్లి, నయనంపల్లి, పోలవరం గ్రామాలలో పలువురు అధికారుల అండదండలతో బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి, కొంతమంది కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం నడుపుతున్నారు, మద్యం ప్రియుల బలహీనతను ఆసరాగా చేసుకుని మద్య అమ్ముతున్నారు మద్యం మత్తులో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు రభస చేస్తున్నారని గ్రామస్తులు తెలియపరిచిన గానిపై అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామాల్లోని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అంగరంగ వైభవంగా సత్తెమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని పెద్ద కొండ మర్రి పంచాయతీ నాగిరెడ్డిపల్లి లో గ్రామ దేవత సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలో పూజా సామాగ్రి తో అమ్మవారిని అలంకరించి దర్శించుకున్నారు. పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వాములు హరినాధ ఆచారి స్వామి, మహేష్ ఆచారి స్వామి సత్తమ్మ తల్లికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రాల నడుమ హోమాలు నిర్వహించారు. మాజీ మంత్రి వెంట పూజా కార్యక్రమాల్లో గుంజా నరసింహారెడ్డి, గుంజ రెడ్డప్ప రెడ్డి, వెంకటరమణారెడ్డి ,సుబ్రమణ్యం రెడ్డి ,నారాయణరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మునస్వామి రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. సత్యమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠకు చేసుకోదలచిన వారు హరినాధ ఆచారి 9000047575 నెంబర్ కు సంప్రదించవచ్చని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

కుప్పంలో పర్యటించనున్న నారా భువనేశ్వరి

విశాలాంధ్ర - కుప్పం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి శుక్రవారం కుప్పం నియోజకవర్గంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 9.05 గంటలకు హైదరాబాద్ నుండి బెంగళూరు పయనమై. 10.20 గంటలకు బెంగళూరు ఎయిర్ పోర్టుకు చేరుకొని మధ్యాహ్నం 12.15 గంటలకు శాంతిపురం మండలం రాళ్ళబుదుగురు కోదండ స్వామి ఆలయానికి చేరుకుంటారు. స్వామివారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొనన్నారు. అనంతరం రాళ్ళబుదుగురు నుండి కదిరి ముత్తనపల్లి చేరుకొని సిద్దేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పెద్ద దేవర జాతర లో పాల్గొని మధ్యాహ్నం 3.00 గంటలకు బెంగళూరు విమానాశ్రయానికి తిరుగు పైనమవుతారు అని ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.

డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఆడిట్

విశాలాంధ్ర - పాకాల: స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం 2023 -24, 2024 -25 విద్యా సంవత్సరాలకు సంబంధించిన అకడమిక్ ఆడిట్ నిర్వహించారు. కళాశాల విద్యా డైరెక్టర్ ఆదేశాల మేరకు వెదురు కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతికశాస్త్ర అధ్యాపకులు వెంకటేష్, కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకులు హరిబాబు ఆడిట్ అధికారులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా అధ్యాపకుల రికార్డులు , కళాశాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అధ్యాపకులకు కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మాసలామణి అకాడమిక్ కోఆర్డినేటర్ ఈశ్వర బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కన్నుల విందుగా స్వామివారి కళ్యాణోత్సవం

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మినీ బైపాస్ రోడ్ లో గల కోనేరు వద్ద వెలిసిన కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గత ఐదు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి అందులో భాగంగా గురువారం రోజున స్వామివారికి కళ్యాణోత్సవం టీటీడీ ఆధ్వర్యంలోఆలయ ప్రధానార్చకులు కన్నుల విందుగా నిర్వహించడం జరిగింది ఈ కళ్యాణోత్సవానికి పట్టణం, మండలం నుండి అనేకమంది భక్తులు తరలివచ్చి కళ్యాణోత్సవం నిర్వహించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో జే మునీంద్ర బాబు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో స్టడీ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర - తడ: మండల కేంద్రమైన తడ కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల కు పానాసోనిక్ పరిశ్రమ వారు ఎనిమిది లక్షల రూపాయల వ్యయంతో స్టడీ రూమ్ ను నిర్మించి ప్రారంభించారు. స్కూల్ డెవలప్మెంట్ యాక్టివిటీస్ లో భాగంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులు స్టడీ రూమ్ భోజనం తినేందుకు రూము ఏర్పాటు చేయాలని కోరడంతో పానాసోనిక్ పరిశ్రమ యాజమాన్యం స్పందించి సుమారు 8 లక్షల రూపాయల వ్యయంతో షెడ్ ను ఏర్పాటు చేసి గురువారం పానాసోనిక్ పరిశ్రమ ఏం డీ సెంథిల్ కుమార్ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మల్లికార్జునరావు మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు భోజనం తినేందుకు చదువుకునేందుకు షెడ్ నిర్మించి ఇవ్వాలని కోరిన వెంటనే స్పందించి షెడ్ ను ఏర్పాటు చేసి ఇవ్వడం సంతోషదాయకమని పేర్కొన్నారు. పానాసోనిక్ పరిశ్రమ డిజిఎం జివి చౌదరి పరిశ్రమ ప్రతినిధులు యుగంధర్ రాజశేఖర్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్యాషన్, టెక్నాలజీ, ఎంటర్‌టైన్‌మెంట్ చే బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్

విశాలాంధ్ర - తిరుపతి: ఎల్లప్పుడూ సృజనాత్మక సరిహద్దులను అధిగమించడం, ఫ్యాషన్‌ను ఒక కళారూపంగా పునర్నిర్వచించడం గురించి బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ జరుగుతుంది " అని పెర్నాడ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, గ్లోబల్ బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ కార్తీక్ మోహింద్రా అన్నారు. బ్లోనీ వ్యవస్థాపకులు , డిజైనర్ అక్షత్ బన్సాల్ మాట్లాడుతూ, "ఫ్యాషన్ ఇకపై కేవలం దుస్తుల గురించి కాదుబీ ఇది ఆవిష్కరణ, సాంకేతికత, స్వీయ వ్యక్తీకరణ మధ్య అభివృద్ధి చెందుతున్న క్రాస్-కల్చరల్ సంభాషణ" అని అన్నారు. షోస్టాపర్ తమన్నా భాటియా మాట్లాడుతూ, "బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ లో బ్లోనీ కోసం షోస్టాపర్ గా నడవడం ఒక అద్భుతమైన అనుభవం. అక్షత్ బన్సాల్ అద్భుతమైన కలెక్షన్, దాని వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానం ఒక అద్భుతం" అని అన్నారు. గాయకుడు రిత్విజ్ మాట్లాడుతూ, బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ లో ప్రదర్శన ఇవ్వడం ఒక అద్భుతమైన అనుభవమన్నారు ఈ ఫ్యాషన్ టూర్ ఈనెల 23వ తేదీన గౌహతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యూరేటర్ ఆశిస్ సోనీ, ఎఫ్డిసిఐ చైర్మన్ సునీల్ సేథి, తదితరులు పాల్గొన్నారు.

ఎంబిబిఎస్ ఫలితాలలో పిఈఎస్ మెడికల్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - కుప్పం: జనవరి 2025 లో జరిగిన ద్వితీయ సంవత్స రం ఎంబిబిఎస్ పరీక్షల్లో పిఈఎస్ మెడికల్ కళా శాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ, విజయవాడ ఆధ్వర్యంలో జనవరి 2025 లో నిర్వహించిన ద్వితీయ ఎంబిబిఎస్ పరీక్షల్లో పిఈఎస్ మెడికల్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 91.10% (146లో 133 మంది ఉత్తీర్ణత) ను సాధించారు. ఈ ఫలితాలు విద్యార్థుల కృషి, అధ్యాపకుల నిబద్ధత, మరియు కళాశాల విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నాయి అని కళాశాల యాజమాన్యం తెలిపారు. డిస్టింక్షన్‌లు 16 మంది, ఫస్ట్ క్లాస్ తో 67 మంది, సెకండ్ క్లాస్ తో 50 మంది ఫలితాలు సాధించారని, ధార్మిక శ్రేష్ఠ (81%), ఆస్థా గోల్ (80%), లక్ష్మి మానస (80%), భవిష్య(80%), శ్రీదీప్తి (80%) టాపర్లుగా నిలిచారని పిఈఎస్ మెడికల్ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు వైద్య వృత్తిలో మరింత సఫలతలు సాధించాలని ఆకాంక్షిస్తున్నారు అని తెలిపారు.

ముగిసిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు

విశాలాంధ్ర - తిరుపతి: రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. తిరుపతి జిల్లాలోని అన్ని ప్రధాన కేంద్రాల్లో విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాశారు. గురువారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కెమిస్ట్రీ పేపర్, కామర్స్ పేపర్ సోషియాలజీ పేపర్, ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్ పేపర్, ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలకు 32,187 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆర్ఐఓ వెల్లడించారు. జిల్లాలో నేడు జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పబ్లిక్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయని, ఈ రోజు జరిగిన పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 32,187మంది విద్యార్థులు హాజరయ్యారని ఆర్ఐఓ జీ.వి.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 86 జనరల్, 12 ఒకేషనల్ కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కెమిస్ట్రీ పేపర్ కామర్స్ పేపర్ , సోషియాలజీ పేపర్ , ఫైన్ ఆర్ట్స్ , మ్యూజిక్ పేపర్ , ఒకేషనల్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు జనరల్ 31,898 మంది, ఒకేషనల్లో 1,190 మంది మొత్తం 33,088 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా జనరల్లో 780, ఒకేషనల్లో 121 మంది, మొత్తం 901 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని వివరించారు. పరీక్షా కేంద్రాలలో త్రాగునీటి వసతి, పోలీసు బందోబస్తు, మెడికల్ క్యాంపు, సీసీ కెమెరాల ఏర్పాటుతో పర్యవేక్షణ, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు వీలుగా బస్సుల సౌకర్యం కల్పించామని ఆర్ఐఓ ఆ ప్రకటనలో తెలిపారు. పరీక్షలు బాగా రాశామని వివిధ కళాశాల విద్యార్థులు ఈ సందర్భంగా వెల్లడించారు. అదేవిధంగా సుదూర ప్రాంతాల నుంచి వచ్చి తిరుపతి ప్రధాన కేంద్రంలో చదువుతున్న విద్యార్థుల కోసం ఆర్టీసీ వాళ్లు తిరుపతి నుంచి కడప, తిరుపతి నుంచి మదనపల్లి, తిరుపతి నుంచి అనంతపురం, తిరుపతి నుంచి నగరి, తిరుపతి నుంచి నెల్లూరు, తిరుపతి నుంచి రాయచోటి, తిరుపతి నుంచి కుప్పం, తిరుపతి నుంచి చిత్తూరు, తిరుపతి నుంచి కదిరి వంటి ప్రధాన మార్గాలలో ప్రత్యేకమైన బస్సు సౌకర్య ఏర్పాట్లను చేయడం ద్వారా తమ ప్రయాణానికి అసౌకర్యవంతం లేకుండా ఉంటుందని విద్యార్థులు కోరారు. తిరుపతి విద్యా కేంద్రంలోని నారాయణ, శ్రీ చైతన్య, ఎన్ఆర్ఐ, ఇతర ప్రైవేటు విద్యాసంస్థలలో అనంతపురం జిల్లా, చిత్తూరు జిల్లా, అన్నమయ్య జిల్లా, నెల్లూరు జిల్లా, కడవ జిల్లాల నుంచి విద్యార్థినీలు అనేకమంది హాస్టల్ సౌకర్యంతో చదువుతున్నారు. వీరి సౌకర్యార్థం ఆయా ప్రధాన మార్గాలలో బస్సు సౌకర్యాలు కల్పించడం ద్వారా ఆర్టీసీకి ఆదాయం పెరుగుతుందని, అలాగే విద్యార్థులకు సకాలంలో అన్ని సౌకర్యాలు కల్పించిన వారవుతారని తిరుపతి ఆర్టీసీ డిఎం ను పలువురు విద్యార్థినీల తల్లిదండ్రులు కోరుతున్నారు.

బెల్టు షాపులను నిషేధించండి

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: మండలంలో ప్రతి గ్రామంలోనూ మద్యం ఏరులై పారుతుంది. నిత్యావసర వస్తువులతో పాటు మద్యం కూడా దుకాణాలలో ఉదయం, రాత్రి అనే తేడా లేకుండా దొరుకుతూ ఉంది.జ్వరము, తలనొప్పి, కడుపు నొప్పో వస్తే మండల కేంద్రానికి రావాల్సిందే గాని, మద్యం మాత్రం 24 గంటలు తమ ఉన్నచోటే దొరుకుతుంది. గుడి,బడి అనే తేడా లేకుండా అన్ని పరిసర ప్రాంతాలలోనూ మద్యం విరివిగా దొరుకుతుంది.ఒక పంచాయతీలో రెండు లేదా అంతకంటే ఎక్కువ బెల్ట్ షాపులు ఉన్నవి. ఈ మధ్యకాలంలో ఒక గ్రామంలో ఐదవ తరగతి విద్యార్థి మద్యాన్ని సేవించడం ఆ గ్రామంలో వైరల్ గా మారింది. బెల్టు షాపులను తీయించి అదే చోట మెడికల్ షాప్ లను నడపాలని పలువురు వ్యంగంగా వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు . మద్యం దుకాణాలలో ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ ధరలకే మద్యాన్ని విక్రయిస్తున్నారు. బెల్ట్ షాపులలో వంద రూపాయల క్వార్టర్ బాటిల్ 150 రూపాయల చొప్పున విక్రయిస్తున్నారని మద్యం సేవించే మద్యం ప్రియులు బాధను వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదునుగా కొంతమంది బెల్టు షాపుల విక్రయదారులు కర్ణాటక రాష్ట్రం బయల్ నర్సాపూర్ నుండి మద్యాన్ని ఆంధ్ర మందు బాటిళ్లలో నింపి 90ల లెక్కతో అమ్ముతున్నారు ఈ బెల్టు షాపులు నడిపే వాళ్ళందరూ తమ ఉనికిని చాటుకోవడానికి నాయకుల పేర్లను చెప్పుకుంటూ పనికానీ చేస్తున్నారు. ప్రభుత్వం మద్యం విధానాన్ని పారదర్శకతతో నిర్వహించినప్పుడే రాబోవు స్థానిక ఎన్నికలలో ప్రజల నుండి మన్ననలు పొందుతారని బాహాటంగానే మండల ప్రజలు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ శాఖ వారు బెల్టు షాపులను గుర్తించి వాటిని తీయించే వేయాలిందిగా పలువురు తెలియజేస్తున్నారు.

చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నియామకం

- ఆరు మండలాలకు ఆరుగురుకి అవకాశం కల్పించిన అధిష్టానం
- చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో పార్టీని బలోపేతం చేస్తామని కొత్త అధ్యక్షుల వెల్లడి

విశాలాంధ్ర - తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాలకు ఆరుగురుని పార్టీ అధ్యక్షులుగా నియమిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. చంద్రగిరి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా కొటాల చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రాపురం మండలం పార్టీ అధ్యక్షునిగా ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి రూరల్ మండలం పార్టీ అధ్యక్షుడుగా కొత్తపాటి మునీశ్వర్ రెడ్డి, చిన్నగొట్టిగల్లు మండలం పార్టీ అధ్యక్షుడుగా సింహోల మోహన్, ఎర్రావారిపాళెం మండల పార్టీ అధ్యక్షుడుగా నాగార్జునరెడ్డి, పాకాల మండలం పార్టీ అధ్యక్షుడుగా నంగా నరేష్ రెడ్డిని నియమించారు. చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సిఫార్సు మేరకు ఆరుగురుకి మండల పార్టీ అధ్యక్ష పదవులు వరించాయి. ఈమేరకు మండల పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన వారు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నాయకత్వంలో పనిచేస్తూ పార్టీ పటిష్టత కు అహర్నిశలు శ్రమిస్తామని వెల్లడించారు. మండల పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వారికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్వయంగా ఫోన్ చేసి అభినందనలు తెలుపుతూ జగనన్న స్ఫూర్తితో పోరాటాలకు మనమంతా సిద్ధం కావాలన్నారు.

నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ రిజిస్టర్‌ను సన్మానించిన జూలియన్ రాజు

విశాలాంధ్ర - రేణిగుంట: రేణిగుంట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గురువారం నూత నంగా బాధ్యతలు చేపట్టిన సబ్ రిజిస్టర్ ఆ నంద్‌కుమార్‌రెడ్డిని అభయ వినాయక యూత్ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు డి జూలియన్ రాజు, అధ్యక్షులు లక్ష్మణ్, అసోసియేషన్ సభ్యులు టైలర్ శంకర్, షణ్ముగం, ధనుంజయ్ మొదలగువారు సాలువతో సత్కరించి సన్మానించారు.

ఏపీలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిరసన, ర్యాలీ

విశాలాంధ్ర - పుత్తూరు: ఆంధ్రప్రదేశ్లో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని పుత్తూరు అధ్యయన కేంద్రం అధ్యాపకులు, బోధ నేతర ఉద్యోగులు, విద్యార్థులు నిరసన ర్యాలీ చేపట్టారు. పుత్తూరు ఎస్సారెస్ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ వద్ద గురువారం సమావేశమై చర్చించారు. 2024-25 విద్యా సంవత్సరానికి డిగ్రీ, పీజీ, డిప్లమో అడ్మిషన్లు తెలిపారు. యుజిసి సూచన మేరకు ఏపీలోనూ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలన్నారు. అడ్మిషన్లు లేకపోతే విద్యార్థులు కోల్పోయే అవకాశం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్మిషన్లు పొందిన విద్యార్థుల్లో 90 శాతం ఎస్ టి బి సి విద్యార్థులే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చంద్రమౌళి ప్రిన్సిపాల్ చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపల్ కోటేశ్వరయ్య, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ నరసింహులు, కుప్పా

నాయుడు, మునిరత్నం, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

600గ్రాముల గంజాయి స్వాధీనం

- ఇద్దరు వ్యక్తులు అరెస్టు
- ఎక్సైజ్ రూరల్ సిఐ నరసా నాయుడు వెల్లడి

విశాలాంధ్ర- తిరుపతి: తిరుపతి రూరల్ మండలం ఆవిలాల గ్రామపంచాయతీ నందు గురువారం అక్రమంగా 600 గ్రాములు గంజాయి ఉన్నట్లు సమాచారం రావడంతో నిఘా ఉంచి ఇద్దరిని పట్టుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తిరుపతి రూరల్ ఎక్సైజ్ సిఐ.ఇ. నరసా నాయుడు గురువారం తెలియజేశారు. పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ ఆవిలాల పంచాయతీ చెందిన వై .వెంకటేష్ 25 సంవత్సరాలు, ఎం సాయి తేజ 31 సంవత్సరం వీరిద్దరిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి కోర్టు హాజరుపరచగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి 15 రోజులు రిమాండ్ విధించారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై. టు.వి. కవిశ్వర్ నాయుడు, బి.అంజలి ప్రసన్న, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ల్యాబ్ టెక్నీషియన్ డే

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ల్యాబ్ టెక్నీషియన్స్ డే ను శ్రీకాళహస్తి పట్టణంలోని ల్యాబ్ టెక్నీషియన్స్ ఘనంగా జరుపుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా పట్టణంలోని ల్యాబ్ టెక్నీషియన్స్ అందరూ కలిసి శివనాథపాల్యెం అమ్మ ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమం, రక్త పరీక్షలు, షుగరు, బిపి, హిమోగ్లోబిన్ టెస్టులు ఉచితంగా నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలో ఒక మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ల్యాబ్ టెక్నీషియన్స్ అధ్యక్షులు సయ్యద్ షకీర్ ఆలీ, ఉపాధ్యక్షులు హరీష్ బాషా, ల్యాబ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా మండల అభిషేకం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా హరహరతీర్థంలో ఉన్న అన్నపూర్ణేశ్వరి సమేత హరహరేశ్వరస్వామి ఆలయంలో గురువారం మండల అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామి అమ్మవార్లకు వివిధ రకాల అభిషేకాలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజల్లో పలువురు భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో లోకేష్ రెడ్డి, ఉప ముఖ్య అర్చక దక్షిణామూర్తి, పౌరోహితులు అర్ధగిరి, అధికారులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణ శివారు రాజీవ్ నగర్ లో గల గిరిజన బాలికల ప్రతిభ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ నిర్వాహకులు మునీర్ బాషా పరీక్ష సామాగ్రి అందజేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పెన్ను, పెన్సిల్, ప్యాడ్, ఇతర సామాగ్రి అందించారు. విద్యార్థులు బాగా చదివి పరీక్షలు రాయాలని మునీర్ బాషా ఈ సందర్భంగా కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ ఎస్తేర్ రాణి, సంస్థ సభ్యులు మల్లీశ్వరి, దర్గా సయ్యద్ బాబా ఫరీద్, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

17న ఛలో విజయవాడ జయప్రదం చేయండి

- గ్రామ పంచాయతీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రామయ్య

విశాలాంధ్ర - మదనపల్లె: పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 17న సీఐటీయూ ఆధ్వర్యంలో విజయవాడలో జరుగుతున్న మహాధర్నా ను జయప్రదం చేయాలని ఆసంఘ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రామయ్య,సిఐటియు జిల్లా కోశాధికారి హరిశర్మ, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు పిలుపునిచ్చారు. గురువారం మదనపల్లె పట్టణంలోని డీఎల్పీఓ కార్యాలయం వద్ద జరిగిన మదనపల్లి డివిజన్ పంచాయతీ కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో తమకు ఇచ్చిన హామీల మేరకు వేతనాలు పెంచాలన్నారు. ఎనిమిదేళ్లుగా జీతాలు పెంచలేదని, ఎక్కడా కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. ఇచ్చే అరకొర జీతాలు కూడా ప్రతినెలా సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. కోర్టు తీర్పు ప్రకారం జిల్లాలో అందరినీ పర్మనెంటు చేయాలని డిమాండు చేశారు. అందరికీ పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. కొన్ని చోట్ల జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, గుర్తింపుకార్డులు, పనిముట్లు, చెప్పులు, సబ్బులు, కిట్లు సకాలంలో అందించాలని డిమాండు చేశారు. రాజకీయ వేధింపులు ఆపాలని, తొలగించిన వారిని తిరిగి పనిలోకి తీసుకోవాలని, పని ఒత్తిడి తగ్గించాలన్నారు. జీవో 551, 132, 142, 680, లను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ మేరకు కార్మికులు డీఎల్పీఓ నాగరాజు వినతిపత్రం అందజేసి

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, కార్మిక నాయకుల సంయుక్త సమావేశం జరిపి ఇబ్బందులను తొలగించి, కార్మికుల సంక్షేమానికి కృషిచేయాలని, ఎన్నో కష్ట నష్టాలకోర్చి అట్టడుగు స్థాయిలో పనిచేస్తున్న కార్మికులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల నాయకులు గోపాల్, రవి, శీను, రాజు, ఆనంద, శంకర, రాణి, కమల, శ్యామల, ప్రమీల అధిక సంఖ్యలో మహిళలు, కార్మికులు పాల్గొన్నారు. అనంతరం మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించి మదనపల్లె పరిసర ప్రాంతాలైన కొండామర్రిపల్లి,కొత్తపల్లి, కురవంక, పొన్నేటిపాలెం పంచాయతీల్లో పర్యటించి కార్మికులందరూమహాధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు నియోజకవర్గ పరిధిలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సంబంధిత లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గురువారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తండ్రి జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు చెక్కులను పంపిణీ చేశారు. చిత్తూరు రూరల్ మండలం బీఎన్ఆర్ పేటకు వి.చెన్నకేశవులు శెట్టి రూ.38,914, నాయని చెరువుకు చెందిన కె.లోకేష్ రూ.3.27లక్షలు, గుడిపాల మండలం 189కొత్తపల్లి కి చెందిన ఎస్.లలిత రూ.1.12లక్షలు, చిత్తూరుకు చెందిన ఎం.చిన్నమ్మ -రూ.3.17లక్షలు చెక్కులను అందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాస కళ్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తాం

: శ్రీనివాస కళ్యాణంతో అమరావతి పునర్నిర్మాణం : టిటిడి చైర్మన్ బీ.ఆర్.నాయుడు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : అమరావతి రాజధాని వెంకటపాలెం గ్రామంలోని శ్రీ వేంటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 15వ తేదీన సాయంత్రం 6:30 నుండి 8:30 గంటల వరకు నిర్వహించనున్న శ్రీనివాస కళ్యాణానికి అత్యంత వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టిటిడి చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు చెప్పారు. వెంకటపాలెంలోని శ్రీవారి ఆలయ ప్రాంగణంలో టిటిడి చైర్మన్ ఈవో శ్రీ జె.శ్యామల రావుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌ. శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష మేరకు శ్రీనివాస కళ్యాణం అనంతరం స్వామి వారి దివ్య ఆశీస్సులతో అమరావతి పునర్నిర్మాణా నికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. మొదటి విడతగా రూ. 30 వేల కోట్లతో పనులు ప్రారంభించేందుకు టెండర్ల ప్రక్రియ పూర్తి అయిన నేపథ్యంలో శ్రీనివాస కళ్యాణం జరునుండడం ఆనందంగా ఉందన్నారు. ఇందులో భాగంగా ఈ రోజు ఉదయం అమరావతి రైతులతో, రైతు సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అమరావతి పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వా మ్యులు కావాలన్నారు. శ్రీవారి కల్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని కోరారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు, మంత్రులు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు , ఎంపీలు ఇతర ప్రజా ప్రతినిధులు , రాజధాని రైతులు , వివిధ గ్రామాలు, ప్రాంతాల నుండి ప్రజలు పాల్గొంటారని తెలిపారు. అనంతరం టిటిడి ఈవో శ్రీ జె.శ్యామలరావు మాట్లాడు తూ, శ్రీనివాస కళ్యాణానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిటిడి జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. టిటిడి చేపట్టిన ఏర్పాట్లను ఈవో వివరిస్తూ.... శ్రీవారి ఆలయం : శ్రీనివాస కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తిరుమల నుండి అర్చక స్వాములు, వేద పండితులు, వారితో పాటు మంగళ ధ్వని, అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు విచ్చే స్తున్నారు. ఇంజనీరింగ్ :- కళ్యాణ వేదిక నిర్మాణంతో పాటు 27 వేల మంది భక్తులు కళ్యాణాన్ని తిలకించేం దుకు వీలుగా సదుపాయాలు కల్పిస్తున్నాం.- గుంటూరు, విజయ వాడ తదితర ముఖ్యమైన ప్రాంతాలలో ఫ్లెక్సీ బోర్డులు, హోర్డింగులు ఏర్పాటు చేశాం. ఎలక్ట్రికల్ విభాగం : - శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంతో పాటు, కళ్యాణ వేదిక పరిసర ప్రాంతాలలో విద్యుత్ దీపాలంకరణలు ఏర్పాటు చేశాం. వేదిక చుట్టూ భక్తులు కళ్యాణాన్ని తిలకించేందుకు ఎల్ఈడి టీవీలు ఏర్పాటు చేశాం.- నిరంతరాయంగా జనరేటర్స్ ద్వారా విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నాం. సెక్యూరిటీ : టిటిడి నిఘా మరియు భద్రతా విభాగం నుండి 160 మంది, గుంటూరు జిల్లా పోలీస్ యంత్రాంగం నుండి 600 మందితో పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేస్తున్నాం. - పోలీస్ వారి సహకారంతో ఐదు డ్రోన్లు, 70 సీసీ కెమెరాలు భద్రత , పర్యవేక్షణ కొరకు ఏర్పాటు చేశాం.- ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నాం. పార్కింగ్ : ఆలయం వెనుక వివిఐపీల కొరకు 400 వాహనాలకు , ఆలయం కాంపౌండ్ వాల్ వెనుక 1000 వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించాం. అదేవిధంగా సీడ్ యాక్సిస్ రోడ్డుదక్షిణం వైపు 1500 వాహనాలకు పార్కింగ్ స్థలం కేటాయించాం అన్నప్రసాదాలు : - శ్రీనివాస కళ్యాణంలో పాల్గొనే భక్తులందరికీ శ్రీవారి సేవకుల సహకారంతో మంచినీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదం అందించేం దుకు ఏర్పాట్లు చేశాం. మీడియా వారికి లైవ్ ఫ్రీక్వెన్సీ లోగో లేకుండా ఇస్తాం. టిటిడి పిఆర్ విభాగం మరియు జిల్లా ఐ అండ్ పిఆర్ విభాగం ద్వారా పత్రికా ప్రకటనలు, ఫోటోలు మీడియాకు పంపిస్తాం.

మామండూరు పర్యాటకాభివృద్ధికి కృషి

- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : మామండూరు లోని అడవి ప్రాంతాన్ని జిల్లా ఉన్నతాధికారులతో కలిసి సందర్శించి సుందరమైన ప్రాంతంగా మామండూరు అటవీ ప్రాంతాన్ని తీర్చిదిద్ది ప్రజలందరికీ అందుబాటులోకి అందుబాటులోనికి తీసుకొని వస్తామని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం రేణిగుంట మండలంలోని మామండూరు అడవి ప్రాంతంలో పలు ప్రదేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శేషాచలం బయోస్ఫియర్ రిజర్వ్‌లోని శ్యామల వ్యాలీ లోని మామండూరు కమ్యూనిటీ బేసిడ్ టూరిజంను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సుమారు ఇక్కడ 100 సంవత్సరాల క్రితమే అటవీ శాఖ భవనాలు ఉన్నాయి, దట్టమైన ఈ అడవులలో సుమారు 80కి పైగా చిరుతపులులు, ఏనుగుల విహారం 40 అరుదైన పక్షి జాతులు ఉన్నాయి. సుమారు నెలకు 6,7 వేల మంది ఈ పర్యాటక ప్రాంతాన్ని సందర్శించడం జరుగుతుందని, ఈ పర్యాటక ప్రాంతాన్ని సందర్శించడానికి సందర్శకుల కోసం సఫారీ ఏర్పాట్లు అటవీ శాఖ అధికారులు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ పర్యాటక పాంత్రాన్ని మరింత అభివృద్ధి చేసి కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజంగా మోడ్ లో సస్టైనబుల్ టూరిజంగా అభివృద్ధి చేసి ఇంకా ఎక్కువమంది పర్యాటకులను ఆకర్షించే లాగా సఫారీ, వాచ్ టవర్, సరస్సులు చాలా అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. ఈ పర్యాటక ప్రాంతాల్లో మంచి నేచురల్ వాటర్ కూడా ఉందని తెలిపారు. ఈ పర్యాటక పాంత్రాన్ని సస్రైనబుల్ మోడల్ అభివృద్ధి చేస్తూ ప్లాస్టిక్ నిషేధితగా ఉండాలని తెలిపారు. పర్యాటకలు మంచి ఆహ్లాదకర వాతావరణంలో ఆస్వాదించేందుకు అన్ని రకాల ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం అటవీశాఖ ద్వారా ఏర్పాటు చేసేలా ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఈ పాంత్రాన్ని సుందరమైన ప్రాంతంగా తీర్చిదిద్ది ప్రజలకీ అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్ ఐఎఎస్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా, రేణిగుంట తాసిల్దార్ సురేష్ బాబు సంబంధిత అటవీశాఖ అధికారులు రెవెన్యూ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

సమ్మర్ స్టోరేజ్ తాగునీటి పథకాన్ని పరిశీలించిన సీఈఓ రవికుమార్ నాయుడు

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సమీపంలో ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న సమ్మర్ స్టోరేజ్ తాగునీటి పథకాన్ని జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు పరిశీలించారు. గురువారం ఎంపీడీవో చంద్రశేఖర్,ఆర్డబ్ల్యూఎస్ డిఈ శైలజ,మండల పరిషత్ ఏఈ ఇబ్రహీంఖాన్ తదితరులతో కలిసి సమ్మర్ స్టోరేజ్ తాగునీటి పథకాన్ని సీఈఓ రవికుమార్ నాయుడు పరిశీలించడం జరిగింది. మండలంలో దాదాపు 16 గ్రామాలకు సమ్మర్ స్టోరేజ్ తాగునీటి పథకం ద్వారా తాగునీరు సరఫరా అవుతున్నట్టు ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ డిఈ శైలజ సీఈఓ దృష్టికి తెచ్చారు.ఈ నేపథ్యంలో వీటి నిర్వహణ కోసం 13 లక్షల రూపాయలను మంజూరు చేస్తామన్నారు.అనంతరం స్థానిక జెడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మండల పరిషత్ అతిథి గృహ భవనాన్ని పరిశీలించారు.అతిథి భవన మరమ్మత్తు పనులు తుది దశలో ఉందని జడ్పిటిసి విజయలక్ష్మి చెప్పారు. అయితే ఫర్నిచర్స్,ఫ్యాన్లు వంటివి సమకూర్చుకోవడానికి నిధులు అవసరమని తెలియజేశారు.వెంటనే ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేసి భవనం ప్రారంభిం చడానికి చర్యలు తీసుకుంటామని సీఈవో రవికుమార్ నాయుడు హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో సీఈవో రవికుమార్ నాయుడును జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి సాలువ కప్పి సన్మానించారు.అనంతరం మరమ్మత్తు పనులు జరుగుతున్న మండల పరిషత్ కార్యాలయాన్ని కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దేవిక, పంచాయతీరాజ్ విస్తరణాధికారి తరుణాక్ష రెడ్డి, పంచాయతీ సెక్రటరీ మునిరవికుమార్, సర్పంచులు రవి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్ధాంతరంగా ఆగిన ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ,బీసీ ఇండ్ల నిర్మాణానికి అదనంగా 50 వేల నుండి లక్ష వరకు అందిస్తున్న ప్రభుత్వ ఆర్థిక సాయం గురించి లబ్ధిదారులకు తెలియజేసి ఇంటి నిర్మాణ పనుల్లో పురోగతి ఉండేలా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ హౌసింగ్‌శాఖ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లాసచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ హౌసింగ్ శాఖ పురోగతిపై హౌసింగ్ డి.ఈ. ఈఈ,మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీఓలు, ఏఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.పేదల సొంతింటి కల ను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం లో భాగంగా ఇదివరకే ఇంటి నిర్మాణాలు చేపట్టి అర్ధాంతరం గా ఆగిన ఇండ్ల నిర్మాణాల పురోగతి కి ఎస్సీ,ఎస్టీ, బీసీల లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణానికి అదనంగా రూ. 50 వేల నుండి లక్ష వరకు ప్రభుత్వ ఆర్థిక సాయం అందజేయనున్నట్లు తెలిపారు. తద్వారా 17,898 మంది లబ్ధి దారులకు రూ.119.65 కోట్లు లబ్ధి పొందనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై క్షేత్రస్థాయిలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులకు అవగాహన కల్పించి వివిధ దశలలో ఉన్న ఇండ్ల నిర్మాణాల పూర్తికి చర్యలు చేపట్టాలన్నారు..అదనపు సాయం పొందేందుకు బేస్మెంట్ లెవెల్ స్థాయిలో ఏఈ, రూఫ్ లెవెల్ స్థాయిలో, డి ఈ రూఫ్ కాస్ట్ స్థాయిలో బాధ్యత తీసుకొని ఇండ్ల నిర్మాణ పూర్తికి చర్యలు చేపట్టాలన్నారు. ఈనెల 15 నుండి 23 వరకు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సాయం పై వివరించే ప్రక్రియను చేయాలన్నారు.కంప్లీషన్ స్టేజ్‌కి సంబంధించి ప్లాస్టింగ్, ఫ్లోరింగ్, కిటికీలు, తలుపులు, ఇంటి బయట లోపల పెయింటింగ్ మిగిలిన అన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేసిన సమయంలోనే కంప్లీట్ స్టేజి వస్తుందని తెలిపారు. మండలాల వారీగా ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రణాళిక బద్ధంగా ఇండ్ల నిర్మాణాల పురోగతి కి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ గోపాల్ నాయక్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

కలక్టరేట్‌లో ఘనంగా మొల్ల జయంతి

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : వాల్మీకి రచించిన రామాయణాన్ని సంస్కృతం నుండి సరళంగా సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా తెలుగుభాషలోకి అనువదించి రాసిన ఘనత కవయిత్రి మొల్ల ది అని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు పేర్కొన్నారు. గురువారం తిరుపతి కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ నందు జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో శ్రీ మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్వో నరసింహులు హాజరై పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్వో నరసింహులు మాట్లాడుతూ కడప జిల్లా, గోపవరం గ్రామంలో కుమ్మరి కుటుంబంలో జన్మించిన ఆతుకూరి మొల్ల 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి అన్నారు. ఆమె రచనా శైలి చాలా సరళమైన, రమణీయమైనదన్నారు. తాళ్లపాక అన్నమయ్య (అన్నమాచార్య) భార్య తాళ్లపాక తిమ్మక్క తర్వాత చెప్పుకోదగ్గ రెండవ తెలుగు కవయిత్రి మొల్ల అని కీర్తించారు. శ్రీరాముని చరితమును ఎందరో, ఎన్నో విధలుగా రచించినప్పటికీ సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా తెలుగు భాషలో మొల్ల రామాయణాన్ని సరళంగా 5 రోజుల్లోనే రాయడం ఆమె ప్రత్యేకత అన్నారు. శ్రీ కృష్ణదేవరాయల సమయంలో ఈమె రచించిన రామాయణం మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ఈ కావ్యాన్ని మొల్ల కేవలం ఐదు రోజులలో రాసిందని ప్రతీతిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారిణి జ్యోత్స్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, కలెక్టరేట్ ఏఓ భారతి, బిసి సంక్షేమ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.